ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 23 ఆగస్టు, 2026 | పేజీలు : 08


## చేయూత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

### కలెక్టర్ ప్రతిమర్ సింగ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** నూతన చేయూత పింఛన్ల కోసం అర్హత కలిగిన వారు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. మండల, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల సమర్పణ, పరిశీలనకు సంబంధించి కలెక్టరేట్‌లో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వివరాల కోసం 8008556112 నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు. దివ్యాంగుల యూడీఐడీ కార్డుల కోసం ఈ నెల 26న మెదక్ జడ్పీహెచ్‌సీలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# బీఎల్‌ఏల సమన్వయంతో ప్రతి ఓటును కాపాడాలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) రెండో దశ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఎలాంటి నష్టం జరగకుండా పకడ్బందీగా పనిచేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ఫేజ్2పై బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ రెండో దశలో చేపట్టాల్సిన కార్యాచరణ, ఓటర్ల వివరాల పరిశీలన, బూత్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బీఎల్ఏలుపార్టీ నాయకత్వం మధ్య సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ,ఎస్ఐఆర్ ఇన్‌చార్జీలు నాజిర్ అహ్మద్, పల్లి శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు నాయిని వెంకట్రామ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ గోధా రెడ్డి ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ఎస్ఐఆర్ రెండో దశకు సంబంధించిన అంశాలను కూలంకషంగా వివరించారు. బీఎల్ఏలు తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించడం, అవసరమైన వివరాలను సేకరించడం, ఓటర్లతో సమన్వయం చేయడం, సమస్యలను గుర్తించి పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ రెండో దశలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జీలు, డివిజన్‌కు సంబంధించిన ముఖ్య నాయకులందరూ బీఎల్ఏలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని స్పష్టం చేశారు.కేవలం బీఎల్ఏలకే బాధ్యతను పరిమితం చేయకుండా, ప్రతి డివిజన్‌లోని పార్టీ ముఖ్య నాయకులు బూత్ స్థాయి

వివరాలు 2లో

## విద్యాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** విద్యాభివృద్దే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, బూట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు విద్యార్థులకు స్వయంగా బ్యాగులు, పుస్తకాలు, బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించేందుకు బ్యాగులు, పుస్తకాలు, బూట్లు వంటి అవసరమైన వస్తువులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద,మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ విద్యా సంస్థలను మరింత అభివృద్ధి చేసి ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు బాగుంటే రాష్ట్ర భవిష్యత్తు కూడా బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాలేజీ ప్రిన్సిపల్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో మోడిఫైడ్ సైలెన్సర్లపై

# స్పెషల్ డ్రైవ్ నిర్వహణ

### పోలీస్ కమిషనర్ రశ్మీపేరుమాళ్



**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట పట్టణంలో వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లను, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించి చిన్నపిల్లలకు, మహిళలకు, వృద్ధులకు ఆసుపత్రి పరిసరాలలో ఇబ్బందులు కలిగించే తరుణంలో సిద్దిపేట పోలీసు యంత్రాంగం సిపి రష్మి పెరుమాళ్ ఆదేశాల మేరకు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పట్టణంలో 240 మోడీఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని వాహనాల నుండి తొలగించి, కేసు నమోదు చేయడమైనది, కంపెనీ నుండి కేటాయించబడిన సైలెన్సర్లను మాత్రమే బిగించిన అనంతరం వాహనాలను విడిచిపెట్టడం జరిగింది. ఇలా సేకరించిన 240 మోడిఫైడ్ సైలెన్సర్లను శనివారం స్థానిక బిజేఆర్ చౌరస్తా నందు రోడ్డు రోలర్ తో తొక్కించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి రశ్మీపేరమాల్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించకూడదని సూచించారు. ఇకనుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని, మాడిఫైడ్

వివరాలు 2లో

## సురవరం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు



**ప్రజాపక్షం/జనగామ:** సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, విప్లవోద్యమన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వయించాల్సిన అవసరం ఉందని సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం జనగామలోని సిపిఐ కార్యాలయం గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో సురవరం సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంది నిర్వయించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి

వివరాలు 2లో

## అంబరాన్ని అంటుతున్న తీజ్ సంబరాలు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ 56వ డివిజన్ లోని గోపాల్పూర్ బాలాజీ కాలనీ రోడ్ నెంబర్ రెండులో గత 15 సంవత్సరాలుగా బంజారాలు ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 18 నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. బంజారాల్లో పెళ్ళికాని అమ్మాయిలు జరుపుకునే ఈ పండుగను చాలా పవిత్రంగా తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో జరుపుతారు ప్రకృతిని ఆరాధించే గింజల తెగల్లో బంజారా తెగ ఒకటి అందులో భాగంగానే ప్రకృతిని పూజిస్తూ సమాజం నిత్యం పచ్చగా కలకలాడుతూ అందరి జీవితాల్లో ఆనందం వెల్లి విరియాలని,తమకు మంచి భర్త దొరకాలని కోరుకుంటూ 9 రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమాలను గోపాల్పూర్ సేవాలాల్ బంజారా సంక్షేమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాపవత్ రామల్ నాయక్, పోరిక రాజారాం నాయక్, కమిటీ కన్వీనర్ భానోత్ వెంకన్న గౌరవ సలహాదారులు తేజావత్ జవహర్ నాయక్ గౌరవ అధ్యక్షులు బానోతు జవాహార్ లాల్ నాయక్, సహాయ కార్యదర్శి కొర్ర ధరమ్ సింగ్, పాడియా శివరాం పర్యవేక్షణలో ప్రతిరోజు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

## ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాలలో భారీగా పెరిగిన అడ్మిషన్లు

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్:** హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల అడ్మిషన్లు గణనీయంగా పెరిగి 545 కు చేరుకున్నాయి. ఈ శుభ సందర్భంగా కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఎస్. శ్రీధర్ అధ్యక్షతన అడ్మిషన్ల విజయోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ. గోపాల్ కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2008 సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అడ్మిషన్లతో పోల్చితే, ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో 545 అడ్మిషన్లు నమోదు కావడం విశేషమన్నారు. ఈ మైలురాయితో హనుమకొండ జిల్లాలోనే కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు.అడ్మిషన్ల సంఖ్యను పెంచడంలో విశేష కృషి చేసిన కళాశాల అడ్మిషన్ ఇన్చార్జ్ డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/జనగామ:** జిల్లాలో ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత, నూతన బోధనా పద్ధతుల వినియోగం, పాఠశాల అభివృద్ధి, సమాజంలో విద్య పట్ల అవగాహన పెంపొందించడంలో అందిస్తున్న విశిష్ట సేవలను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు పురస్కారాలు 2026కు అర్హత, ఆసక్తి కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ ఎడి శ్రీనివాస్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి ధృవపత్రంలో ధరఖాస్తులు సమర్పించాలన్నారు. ఆసక్తి గల ఉపాధ్యాయులు తమ ధరఖాస్తులను 25 ఆగస్టు 2026 సాయంత్రం 4 గంటల వరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ..టీచర్లకు రక్షణ




**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో శనివారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు శాంతియుతంగా ర్యాలీ చేపట్టి రూపారెడ్డి మృతికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ట్రస్మా అధ్యక్షుడు ఎన్. సుదీర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టే క్రమంలో ఉపాధ్యాయులు సూచనలు, మందలింపులు చేయాల్సి వస్తుందని, వాటిని నేరపూరిత చర్యలుగా పరిగణించకుండా చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా విధులు నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థుల ప్రవర్తన, సెల్ఫోన్ వినియోగం, నగదు వినియోగం తదితర అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాల సమయం అనంతరం పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, నైతిక విలువలు, క్రమశిక్షణపై క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని, పాఠశాలల్లో కౌన్సెలింగ్ తరగతులు ఏర్పాటు చేయాలని కోరారు.ఉపాధ్యాయులకు రక్షణ, విద్యార్థులకు క్రమశిక్షణ కల్పించినప్పుడే విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని సుదీర్ పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయుల భద్రత అంశంపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాలల సంరక్షణ కోసం కృషి చేయాలి



**ప్రజాపక్షం/హనుమకొండ :** బాలల రక్షణ, సంరక్షణ కోసం కృషి చేయాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి తనిఖీ చేశారు. జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి కరుణాపురం లోని కరుణాలయం బాయ్స్ అండ్ గర్ల్స్, ఫాతిమానగర్ లో డివైన్ మెర్సీ, రెవెన్యూ కాలనీ లోని ఒయాసిస్ ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్, సుబేదారి లోని ప్రభుత్వ బాలికా సదనం, అసుంత ఆశా నిలయం, సర్క్యూట్ గెస్ట్ హౌజ్ రోడ్ స్పందన మానసిక దివ్యాంగుల కేంద్రం, వడ్డేపల్లి లోని బోగవెల్లి రాజేశ్వర్ రావు మెమోరియల్ ట్రస్ట్ ( ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ) కేంద్రాలను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఇన్చార్జి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్లను కలిగి ఉండాలని,శానిటేషన్, వాటర్ ప్యూరిఫికేశన్ సంబంధిత, కిచెన్, స్టోర్ , విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు, ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఎం.విశ్వజ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి బాలల సంరక్షణ కేంద్రాలను కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేస్తామని, నెలకో సారి, సంబంధిత శాఖ అధికారులు ఐసీడీఎస్ సిడిపివో సూపర్వైజర్ ఆధ్వర్యంలో వార వారం తనిఖీ చేస్తామని ఇందులో భాగంగా కనీస ప్రమాణాలను పాటించేలా తగు సూచనలు, జాగ్రత్తలు తెలియచేసి తదనుగుణంగా నడుచుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్. అవంతి, దామోదర్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడు వరి సన్న రకాలకు బోనస్

**ప్రజాపక్షం /నడికూడ:** ఈ వానాకాలం 2026 సీజన్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింద పేర్కొనబడిన 7 వరి సన్న రకాలకు బోనస్ ప్రకటించడం జరిగిందని నడికూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ తెలిపారు.వారు మాట్లాడుతూ బోనస్ ప్రకటించిన ఏడు సన్న రకాలు బిపిటి5204,కెఎన్ఎం1638,కెఎన్ఎం 7715,డబ్ల్యు జిఎల్44,హెచ్ఎంటి సోనా,ఆర్ఎన్ఆర్15048,జై శ్రీరామ్ ఈ ఏడు రకాలు సాగు చేసే రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ల వద్దకు వెళ్లి మీ యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకము జిరాక్స్ కాపీ సమర్పించి ఆ డీలర్ల వద్ద మీ యొక్క వివరాలు నమోదు చేసుకోవాలని ఈ వానకాలం సీజన్ కి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ పొందగలరని గతంలో మీ వద్ద ఉన్న తమ సొంత విత్తనాలపై ఏడు రకాలలో సాగు చేసినట్లయితే అట్టి రైతులు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మీ యొక్క ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకము జిరాక్స్ కాపీ, రైతు స్వయం ధ్రువీకరణ పత్రము(సెల్ఫ్ డిక్లరేషన్),ఫోన్ నెంబర్లను సమర్పించి మీ యొక్క పేర్లు నమోదు చేసుకొని పంట కొనుగోలు సమయంలో క్వింటాలకి 500 రూపాయలు చొప్పున ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ని పొందగలరని, చివరి తేదీ: 09.09.2026 కావున కావున రైతులు సోదరీమణులు ఒకవేళ నమోదు చేయని యెడల బోనస్ వచ్చే అవకాశం ఉండదని కావున రైతులు ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

## అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఇటీవల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వంతో చేసుకున్న అన్ని రకాల స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం కోసం ఎమ్మెల్యే ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి అఖిలభారత రైతుకూలీ సంఘం( ఏఐకేఎంఎస్) వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన సందర్భంలో రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. రైతులకు లాభదాయకమైన కనీసం మద్దతు ధర ఇస్తామని మోసం చేసిందన్నారు. పేద మధ్యతరగతి రైతులకు కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు సంపూర్ణ రుణమాఫీని నిరాకరిస్తూ బడా కార్పొరేట్ దోపిడిదారులకు మాత్రం 16 లక్షల కోట్ల రూపాయలు బకాయిలను మాఫీ చేసిందన్నారు.వ్యవసాయ రంగంపై రాష్ట్రాలకు ఉండే హక్కులను మోడీ ప్రభుత్వం హరించి వేస్తున్నదని ఇది రాజ్యాంగంలోని సమాఖ్య విధానానికి వ్యతిరేకమని అన్నారు.బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ కార్పొరేటీకరణ విద్యుత్ ప్రైవేటీకరణ కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడ్ల అమలు పై శాసనసభలో చర్చించి వీటికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని ఎమ్ ఎల్ఏ ను ఆయన కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, కృష్ణ,వెంకటేశ్వర్లు, ఇనుముల కృష్ణ,మహేష్ తదితరులు ఉన్నారు.

## బిఎల్ఎల సమన్వయంతో ప్రతి ఓటును కాపాడాలి

మొగటి పేజీ తరువాయి

వరకు వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి బూత్లో బీఎల్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించడంతో పాటు, ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.
ఎస్ఐఆర్ రెండో దశలో ఏమాత్రం ఏమరుపాటు, నిర్లక్ష్యం లేదా సమన్వయ లోపం జరిగినా అర్హత కలిగిన ఓటర్లకు భారీ నష్టం జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే నాయిని హెచ్చరించారు. ప్రతి ఓటు విలువైనదేనని, అందువల్ల ఒక్క అర్హత కలిగిన ఓటు కూడా ప్రక్రియలో నష్టపోకుండా బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు పకడ్బందీగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎస్ఐఆర్ ఫేజ్2ను విజయవంతంగా పూర్తి చేయడానికి ప్రతి డివిజన్లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బూత్ వారీగా బీఎల్ఏలతో సమావేశాలు నిర్వహించి పురోగతిని నిరంతరం సమీక్షించాలని, బీఎల్ఏలకు అవసరమైన సహకారం అందించాలని అన్నారు.ఓటర్లకు ఎస్ఐఆర్ రెండో దశ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయడంలో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. బూత్ స్థాయిలో గుర్తించే సమస్యలను వెంటనే సంబంధిత నాయకత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జీలు, సీనియర్ నాయకులు, బీఎల్ఏలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ

మొగటి పేజీ తరువాయి

సైలెన్సర్లను బిగించిన, పటాకా సౌండ్స్ వచ్చేలా ఏర్పాటు చేసిన సైలెన్సర్లను వారి వాహనాల నుండి తొలగించి వారిపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక మెకానిక్ ఎవరైనా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించమని విజ్ఞప్తి చేస్తే బిగించవదద్దన్నారు. అదేవిధంగా నిబంధనల అతిక్రమించి పోలీస్ సైరన్ ను అనధికారికంగా వినియోగిస్తున్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మాడిఫైడ్ సైలెన్సర్లపై లేదా పోలీస్ సైరన్ ను వినియోగిస్తున్న వారి ఫోటోను తీసి ఆ సమాచారాన్ని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ 8712667410 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు. సిద్దిపేట ప్రజలందరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు , సిబ్బంది పాల్గొన్నారు.

**శాంతియుత వాతావరణంలో మిలాద్ ఉన్ నబీ పండుగను జరుపుకోవాలి – సిపి :** మిలాద్ఉన్నబీ పండుగను శాంతియుత, ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట ఏసిపి కార్యాలయంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు శాంతి కమిటి సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రార్థనలు , ర్యాలీల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి టూటౌన్ సిఐ మురళి తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్రెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

మొగటి పేజీ తరువాయి

సొప్పరి సోమయ్య అధ్యక్షత వహించగా ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు. సురవరం సుధాకర్రెడ్డి బాల్యం నుండి కమ్యూనిస్టు భావజాలంతో పనిచేశారన్నారు. విద్యార్థి దశలోనే ఎఐఎస్ఎఫ్లో చేరి విద్యార్థి పోరాటాలు నిర్వహించారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీని గ్రామ స్థాయి నుండి నిర్మాణం చేసిన సురవరం జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ పటిష్టత కోసం ఎంతో కృషి చేశారన్నారు. నల్లగొండ ప్రాంతం నుండి రెండుసార్లు ఎంపిగా గెలుపొందిన సురవరం బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశాడన్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు పార్లమెంట్ సాక్షిగా పాలకుల తీరును ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ముందున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చామకూర యాకూబ్, పుప్పాల ఐలయ్య, ఆకుల అచ్యుత్, సుదర్శనం, కందాల యాదలక్ష్మి , బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులో ఎలాంటి అవినీతి లేదు

**ప్రజాపక్షం/పరకాల:** పరకాల మండలంలోని కామారెడ్డిపల్లిలో గల భారతీయ స్టేట్ బ్యాంకులో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగటంలేదని దత్తత గ్రామాల రైతులు తెలిపారు. కామారెడ్డి పల్లె, పోచారం, అలియాబాద్ గ్రామాలు దత్తత గ్రామాలు కాగా వేరే గ్రామాల రైతులకు పంట రుణాలు అందిస్తున్నారని వారు తెలిపారు. రైతులకు పంట రుణాలు అందించడంలో పక్షపాతం గాని, వివక్ష గాని పాటించడం లేదని పోచారం గ్రామానికి, కామారెడ్డి పల్లె గ్రామానికి చెందిన రైతులు ప్రజాపక్షంతో మాట్లాడుతూ తెలిపారు. బ్యాంకు రుణాల కోసం ప్రయత్నించి అర్హతలెని వ్యక్తులు బ్యాంకులో రుణాల కోసం ప్రయత్నించి విఫలమైనఎటువంటి వారు ఆరోపణలు చేశారని రైతులన్నారు. బ్యాంకులో ఇద్దరే అధికారులు పనిచేస్తున్నారని వారు రైతుల వద్ద నుండి ఎలాంటి వసూళ్లకు పాల్పడడం లేదని అర్హత ఉన్న రైతులందరికీ పంట రుణాలను అందిస్తున్నారని వారు తెలిపారు.

## సాగునీరు అందించాలని ఎంఎల్ఏ కడియం శ్రీహరికి వినతి పత్రం సమర్పణ

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని రైతులకు సాగునీరు అందించాలని బిఆర్ఎస్ పార్టీ వేలేరు మండల నాయకులు శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరికి వేలేరు సమీపంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ వేలేరు మ ండలంలోని రైతులు వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని వేలేరు మండలంలోని రైతుల వర్షాలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని అనునిత్యం రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బందులు పడుతూ పంటలు చేతికి అందే సమయానికి పంటలు ఎండి పోవడంతో అప్పులవుతున్నారని మండలంలోని రైతన్నలకు సాగునీటి శాశ్వత పరిష్కారం కోసం ఎత్తిపోతల పథకాలు, పైప్ లైన్, కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే గండి రామారం ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు అందించి రెండు పంటలకు సాగునీరు కల్పిస్తామని ఎంఎల్ఏ కడియం శ్రీహరి గతంలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నర్సిహారావు, పీచర గ్రామసర్పంచ్ మరిజె అనిత, బిఆర్ఎస్ నాయకులు చాడ విజేందర్‌రెడ్డి,మాజీకో ఆప్షన్ సభ్యుడు జానీ, హరీఫ్ పాల్గొన్నారు.

## వెంకటాపూర్ ఎస్ఐకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** జాతీయ ఉమెన్ రైట్స్ కౌన్సిల్, ఎన్జీవో—ఎన్‌హెచ్ఆర్‌సీ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షులు ఐలినేని శ్రీనివాసరావు సూచన మేరకు శనివారం వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజును ఘనంగా సన్మానించారు.ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగపురి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్, ఉపాధ్యక్షుడు మామిడి నటరాజ్ ఎస్సై చల్ల రాజును శాలువాతో సత్కరించారు. అనంతరం నాగపురి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో నిషేధిత గంజాయి, గుడుంబా, ఇతర మత్తు పదార్థాల నియంత్రణతో పాటు యువత ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎస్సైతో చర్చించినట్లు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై సేవలను వారు అభినందించారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం




**ప్రజాపక్షం/నర్సంపేట:** బాలాజీ టెక్నో స్కూల్‌లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలను నిర్వహించారు. శనివారం రోజున లక్నేపల్లిలోని బాలాజీ టెక్నోస్కూల్ లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ సూచనల మేరకు సోషల్ సర్వీస్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ లో భాగంగా ఎన్‌సిసి సెకండ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో మూడవ జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం తన మూడవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని చంద్రయాన్ 3 నేటికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరుపుకుంటున్నామన్నారు. ఆర్యభట్ట నుండి గగన్ యాన్ వరకు ప్రాచీన జ్ఞానం నుండి అనంత అవకాశాల వరకు అనే ఇతివృత్తంతో జరుపుకునే అంతరిక్ష రంగంలో భారత్ తిరుగులేని విజయాలతో అమెరికా, చైనా, రష్యా, జపాన్ వంటి దేశాలకు సాధ్యం కాని విధంగా అనేక విజయాలను నమోదు చేసిందని, చంద్రయాన్ 1 ,2 ,3 ప్రయోగాలే కాకుండా చంద్రయాన్ 4 ప్రయోగానికి సన్నద్ధం అవుతుందని, 2035 నాటికి సొంతంగా స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పట్టుదలతో ఉందని గుర్తు చేశారు. భారతదేశం చంద్రునిపై ఆగస్టు 23, 2023న చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని చేరుకున్న మొదటి దేశంగా అవతరించిందని గుర్తు చేశారు. విద్యార్థులు సృజనాత్మకత తో ఎల్లప్పుడు ఆలోచిస్తూ ఉండాలని సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని, మన శాస్త్రవేత్తల, పరిశోధకుల, వ్యోమగాముల విజయాన్ని గౌరవించేందుకు, గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం గా ప్రకటించారని తెలిపారు. విద్యార్థులు అంతరిక్షం సంబంధించిన చార్టులు ప్రదర్శించారు. క్విజ్ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, గౌతమ్, పూర్ణిమ, రాజ్ కుమార్, నాగరాజు, సునీత, కనకయ్య, కనకరాజు పాల్గొన్నారు.

## పకడ్బందీగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు



**ప్రజాపక్షం/వరంగల్ :** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను గ్రామస్థాయిలో పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా వైద్యా,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజారెడ్డి అన్నారు. వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శనివారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని వివిధ రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా ఓపీ సేవలు, మాతా, శిశు ఆరోగ్య సేవలు, ఇమ్యునైజేషన్, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, రికార్డుల నిర్వహణపై సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరం అందేలా చూడాలని, అన్ని రికార్డులు, రిపోర్టులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వివేకానంద కాలనీలో ఔట్ రీచ్ ఇమ్యునైజేషన్ పరిశీలన అనంతరం వివేకానంద కాలనీలో నిర్వహిస్తున్న ఔట్‌రీచ్ ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజా రెడ్డి పరిశీలించారు. ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పూర్తి స్థాయిలో టీకాలు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్‌సి వైద్యాధికారి కిరణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పురుగు మందులను వాడోద్దు




**ప్రజాపక్షం/నల్లబెల్లి :** పురుగు మందులకు పంటలకు అధికంగా వాడోద్దని నిషేదించిన పురుగు మందుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రోగ్రాం మేనేజర్ శ్రీధర్ రైతులకు సూచించారు . శనివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని గోవింధాపూర్ శివారు ఎర్రచెరువుతండలో రైతులకు సేంద్రియా వ్యవసాయ విధానంపై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రైతులు పంటలలో పురుగులు కపినిపించిన వెంటనే పరిశీలించాలని తెలిపినారు . పంటలపై పురుగుల ఉధృతిని అరికట్టేందుకు రైతులు అధికంగా పంటలకు పురుగుల మందుల వాడకంతో ఆర్థికంగా నష్టపోవద్దన్నారు . సేంద్రియ పద్ధతిలో రైతులు పంటలు పండించాలని ముఖ్యంగా కషాయల తయారితో పంటలపై పిచికారి చేసి సస్య రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాజేష్ ,భాస్కర్ ,వసంత ,తరుణ్ ,రైతులు తదితరులు పాల్గోన్నారు .

## పన్నుల వసూళ్లకు టార్గెట్..పారిశుద్ధ్యంపై పట్టు

**ప్రజాపక్షం/నెక్కొండ:** గ్రామ పంచాయతీల్లో పాలనను మరింత సమర్థవంతం చేసేందుకు అధికారులు దృష్టి సారించారు. పన్నుల వసూళ్ల నుండి పారిశుధ్య నిర్వహణ వరకు ప్రతి అంశంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికార కె కల్పన పంచాయతీ కార్యదర్శులకు స్పష్టం చేశారు. శనివారం నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు. పన్నుల వసూళ్లలో వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. పంచాయతీల ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలు, పారిశుద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామాల్లో చెత్త నిర్వహణను మరింత పకడ్బందీగా చేపట్టాలని పేర్కొంటూ..ప్రతి రోజు ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. చెత్తను ఒకే చోట కలిపి వేయకుండా తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక హానికర చెత్తగా నాలుగు విభాగాలుగా వేరు చేసి సేకరించే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పారిశుధ్య కార్మికుల పనితీరును పర్యవేక్షిస్తూ గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రికార్డుల నిర్వహణలోనూ అలసత్వం వద్దు**

పంచాయతీలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని కల్పన సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కెటిపిపి ముందు బస్సులను ఆపాలని డిపో మేనేజర్‌కు వినతి

**ప్రజాపక్షం/గణపురం:** పరకాల నుండి వయా భూపాలపల్లి వెళ్తున్న టిజిఎస్ఆర్‌టిసి బస్సులను కొందరు డ్రైవర్లు గణపురం మండలంలోని చెల్పూర్ కెటిపిపి ముందు ఆపట్లేదని, తద్వారా కెటిపిపిలో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఏఐటియూసి, హెచ్...64 కెటిపిపి రీజినల్ కమిటీ అధ్యక్షులు కోల శ్యామ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. డ్యూటీలు ముగింపుకొని భూపాలపల్లి వెళ్తున్న కార్మికులు ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని దీనివలన అదనపు ప్రయాణ ఖర్చు అవుతుందని, రాత్రి షిఫ్ట్ ముగించుకొని వెళ్తున్న కార్మికుల భద్రతను పరిగణలోకి తీసుకొని బస్సులను కేటిపిపి ముందు ఆపేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిపో మేనేజర్‌ను కోరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి కేటిపిపి ముందు బస్సులను ఆగేలా ఆదేశాలు ఇస్తానని, ఎవరైనా బస్సులను ఆపకపోతే తనకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెటిపిపి రీజినల్ కార్యదర్శి గోపిరెడ్డి కిరణ్, రీజినల్ నాయకులు పెరుక రాజేష్, బండారి నగేష్, శ్రీరాముల వెంకటయ్య, హామీజా విజయ, తదితరులు పాల్గొన్నారు.

## రూపారెడ్డి హత్య దారుణ సంఘటన

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నల్గొండ ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య దారుణ సంఘటనని ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ కోరారు. శనివారం ప్రవేట్ స్కూల్స్ యాజమాన్యం అధ్యాపక బృందం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న స్మైలీడిజీ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ ఆధ్యాపకులు త్రివేణి తదితరులతో కలిసి సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు.పిల్లల చేతుల్లో "కత్తులు కాదు కలాలు ఉండాలి.. కళ్ళలో కక్ష కాదు కలలు ఉండాలి అంటూ ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## నీలాల నింగిలో అనే పాటను ఆవిష్కరించిన సర్పంచ్

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామం ధర్మసాగర్ కు చెందిన అఖిల్ వర్ధన యూట్యూబ్ ఛానల్ ద్వారా నీలాల నింగిలో అనే పాట రాసి పాడి అద్భుతమైన ప్రతిభ కనబరిచిన పాటలు కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ సతీష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గతంలో అనిత ఓ అనిత అనే పాటను ప్రజలు ఎంతగానో ఆదరించారని, అదే విధంగా చిత్రానివే, తల్లి కూతుళ్ళు ఆటలు రాసి పాడి ఎంతో ఆదరణ పొందాయని, నీలాల నింగిలో అనే పాట ప్రజలందరూ విని ఆదరిస్తారని ఆయన కోరారు. ఈ సందర్భంగా అఖిల్ వర్ధన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నీలాల నింగిలో పాట గాయకుడు రచయిత అఖిల వర్ధన్, లక్ష్మి పురం గ్రామసర్పంచ్ రాజేష్,జి. ప్రగతి, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పబ్బు అశోక్, డైరెక్టర్లు వంశీ, వర్ధన రవి, స్వామి, రాహుల్, బావలపెల్లి అఖిల్, సునీత, రాజేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో ప్రైవేట్ స్కూల్ టీచర్స్ నిరసన ర్యాలీ

**ప్రజాపక్షం/హనుమకొండ :** టీచర్స్‌కు రక్షణ కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలనీ మాస్టర్ జి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ,కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు.నల్గొండ నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ రూపరెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ హనుమకొండలోని అదాలత్ జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు ప్రైవేట్ స్కూల్ టీచర్స్ ర్యాలీ నిర్వహించారు.పెద్ద సంఖ్యలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, టీచర్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూపారెడ్డి మరణం కాదని, విద్యావ్యవస్థకు హెచ్చరిక అని ముక్తకంఠంతో ప్రైవేట్ టీచర్స్ ఖండించారు. మాస్టర్ జి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ,కూడా మాజీ చైర్మన్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ రూపరెడ్డి ఫ్యామిలీకి సంఘీభావం తెలపడానికి నిరసన ర్యాలీ చేపట్టామన్నారు.తల్లితండ్రుల తర్వాత గురువులనే దైవంలాగా భావిస్తామని,దైవంలాంటి గురువులకే రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు.ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఒక రోజు స్పందించడం వదిలేయడం కాకుండా కఠిన చర్యలు ఉండాలన్నారు.ప్రైవేట్ స్కూల్స్ తో సహా టీచర్స్ పై ఎలాంటి దాడులు జరగకుండా రక్షణ ఉండేలా చూడాలనీ ప్రభుత్వాలను సుందర్ రాజ్ యాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో వడుప్సా నాయకులు ఎన్.రమేష్, ఎన్.నారాయణరెడ్డి, నాగార్జున రెడ్డి, సతీష్ కుమార్, జ్ఞానేశ్వర్, ముక్తేశ్వర్, శ్రీధర్, జి.రమేష్, రాంబాబు, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్‌షాపుల నియంత్రణపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంఆర్పీఎస్ ప్రధాన కార్యదర్శి లేతకరి రాజశేఖర్ కోరారు.ఈ మేరకు శనివారం కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో సర్పంచ్ మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేసారు.బెల్ట్‌షాపుల వల్ల గ్రామంలో రాత్రి,పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. దీంతో యువత, ప్రజలపై ప్రతికూల ప్రభావం పడటంతో పాటు కుటుంబాలలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. గ్రామంలో శాంతిభద్రతలు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అనధికారికంగా అడ్డగోలుగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సంధర్భంగా రాజశేఖర్ వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో లేతకరి రమేష్, రంజిత్‌లు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/కాటారం:** మండలంలోని ధన్వాడ గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ చిటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం లబ్దిదారులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజలకు నూతన రేషన్ కార్డులు అందిచలేదని అన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న ప్రజాప్రభుత్వంలో పేద లబ్దిదారులకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరయ్యాయని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు లబ్దిదారులకు పంపిణీ చేసామని అన్నారు.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రేస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలను అందించేందుకుకృషి చేస్తుందని గ్రామంలో నూతనంగా 70 రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు.ఈ సందర్భంగా లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తొగరి రాజెందర్,వార్డు సభ్యులు జంగిలి రజిత రమేష్,కొంద్ర శివ కృష్ణ,ఆకుదారి రాజేశ్వరి,బోలిశెట్టి తురుపతి,రేషన్ డీలర్ అమర్‌నాథ్,యూత్ కాంగ్రేస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శ్రావణ్ గౌడ్,నాయకులు రాజేశం,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో కట్కం అశోక్‌కు ఘన సాన్మనం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మహాదేవపూర్ మండల కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నికైన కట్కం అశోక్‌ను శనివారం మండలకేంద్రంలో ఎడపల్లి మోతె సర్పంచ్ నీలారాణి సాంబయ్య మార్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు కాంగ్రేస్ పార్టీ ప్రాధాన్యతనిస్తుందని మహిళా సాధికారతకు కృషి చేస్తోందని అన్నారు.గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థికాభివృద్ధి,సంక్షేమంతో మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా అశోక్ ను కోరారు.

## రికార్డుల ఆధారంగానే వాస్తవాల వెల్లడి

**ప్రజాపక్షం / జనగామ :** రికార్డుల అధారంగానే వాస్తవాలను జిల్లా వెల్లడిస్తుంది. ఆరోపనలతో భూరికార్డులు మారవు, పేద కోసం పెట్టిన సంక్షేమ పథకాలు నాయకులు తాము, తమ కుటుంబీకులు అనుబిస్తామంటే జిల్లా యంత్రాంగం ఊరుకోదని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ వెల్లడించారు. జిల్లా యంత్రాగం పేరుతో శనివారం ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ అధికార దుర్వినియోగం అంటు ఇద్దరు నాయకులు చేసిన ఆరోపనలను తిప్పికొట్టారు. ఆ నాయకుల, వారి కుటుంబీకుల పేరిట ఉన్న భూ రికార్డులు, రేషన్ కార్డు వివరాలు, షోకాజు నోటీసులు, అధికారికంగా ఫైల్ చేసి జారి చేసిన నోటీకులతో జ్ఞానోదయం కలిగి యాధృచ్చికంగా జిల్లా యంత్రాంగంపై విమర్షలు చేయడాన్ని తప్పుబట్టారు. కమిటి విచారణ, రికార్డుల సాక్ష్యం నిరూపిస్తుందని, జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్యక్షతన రెవెన్యూ డివిజన్ అధికారి, సూపరిండెంట్ సభ్యులుగా కమిటీ నియమించి భూభారతి రిజిస్టేషన్, మున్సిపల్, విద్యుత్, పౌరసరఫరాల రికార్డుల సమగ్ర పరిశీలనలో ఆ వ్యక్తులు జనగామ, సిద్ధిపేట జిల్లాల్లోని పలు గ్రామాల్లో భూముల కలిగి ఉన్నట్లు, అదులో ఒక సందర్భంలో ప్రభుత్వ అసైన్డ్ భూమి సైతఉన్నట్లు రికార్డులు నిర్ధారిస్తున్నాయన్నారు. మాకు భూమి లేదు అని ఇల్లు పొందిన వారు రెండు జిల్లాలో భూ రికార్డుల్లో పట్టాదారులుగా ధర్మనమివ్వడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సహజ న్యాయ సూత్రాల మేరకు సమాధానాలకు వ్యక్తిగత విచారణకు పూర్తి అవకాశం కల్పించడం జరుగుతుంది. జిల్లా యంత్రాంగ చట్టబద్ద విధులను ఎటువంటి ఒత్తిడికి తలొగ్గకుండా తన విధులను నిర్వహిస్తుందని, ఇళ్లు ఎవరి కోసం నిర్మించబడ్డాయో.. ఆ నిరుపేద నిరాశ్రయులకే చేరతాయన్నారు.

## గ్రీన్‌వుడ్ పాఠశాలలో మాక్ పోలింగ్

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో శనివారం పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన బాద్యతయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించేందుకు విద్యార్థులచే మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా 720 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.స్కూల్ పీపుల్స్ లీడర్‌గా పోటీలో 5 గురు విద్యార్థులు నిలవగా పదవ తరగతి విద్యార్థి అశ్వత్ తమ సమీప అభ్యర్థి ఏ రాహుల్ పై 2 ఓట్ల ఆదికృతతో విజయం సాధించగా అసిస్టెంట్ స్కూల్ పీపుల్స్ లీడర్ విధాగంలో 5 గురు పోటీలో నిలవగా పదవ తరగతి విద్యార్థిని సిహెచ్ ఆమని తమ సమీప అభ్యర్థి జి సుస్మిత పై 70 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించారు.అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ పాల్గొని విజేతలను అభినందించి వారిచే ప్రమా స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ ఎడ్డి మాట్లాడుతూ ప్రజా



స్వామ్య వ్యవస్థలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా తమ ఓటు హక్కును బాద్యతగా దేశాభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని అన్నారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యతను,ప్రజాస్వామ్య విలువలను విద్యార్థి దశ నుండే అనుభవపూర్వకంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే మాక్ పోలింగ్ నిర్వహించామని అన్నారు. భవిశ్యత్తులో విద్యార్థులు మంచి నాయకులుగా ఎదిగి స్వార్థ రాజకియాలకు స్వస్తి పలికి మంచి సుపరిపాలనను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు,ఉపాద్యాయినీ ఉపాద్యాయులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసారు.

## ఎల్‌నినో ప్రభావంతో పంటలపై అప్రమత్తం

**ప్రజాపక్షం/జనగామ :** ఎల్నినో ప్రభావంతో రైతులు పంటలపై అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జనగామ కోఆర్డినేటర్ డాక్టర్ వి రమ్య రైతులకు సూచించారు. జనగామ జిల్లా పరిస్థితులపై ఆమె మాట్లాడారు. జనగామ జిల్లాలో ఇప్పటి వరకు 247.4 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 43.2 మిల్లీ మీటర్ల వర్షాపాతం తక్కువగా నమోదైందన్నారు. దీనితో పొడి వాతావరణం ఏర్పడుతుందని, తేమ సంరక్షణ, చీడపీడల సకాలంలో నివారణ చర్యలు చేపట్టి అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. నార్లు పోయడం, నాట్లు వేయడం ఆలస్యం అయ్యే కొద్ది చీడ పీడల ఉ ధృతి పెరిగి పంటల దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. పొలంలో కలుపు మొక్కల నివారణకు ఎకరానికి 4 కిలోల బెన్సూల్ఫ్యూరం, బెన్సుల్ఫ్యూరాన్ మిథైల్ వంటివి పిచుకారి



చేయాలన్నారు. వర్షాధారం మీద ఆధారపడి మొక్కజొన్న సాగు చేస్తే నీటి కొరత వలన ఆకులు ముడుచుకొని సన్నగా మొక్క ఎదుగుదల తగ్గుతుందన్నారు. ప్రతి పంట విషయంలో రైతులు కావాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు సూచనలు పాటించకపోతే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలన్నారు.

## మద్యం సేవించి ఆటోడ్రైవర్ మృతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** మద్యం సేవించి ఓ ఆటో డ్రైవ ర్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోమటిగూడెం మండల కేంద్రంలో శనివారం ఉదయం ఖిలాషాపూర్ రోడ్డులో గల తిరుమల వైన్స్ ఎదురుగా ఆటోలో నుండి ఒక వ్యక్తి కింద పడి ఉన్నట్టు స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి స్థలానికి చేరుకొని వెళ్లి కింద పడి ఉన్న అతని పరిస్థితి ని పరిశీలించారు.ఆటో డ్రైవర్ ఆటోలో సీట్ పైనుండి కింద పడిన వ్యక్తి మద్యం సేవించిన స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడు కోమటిగూడెం గ్రామానికి చెందిన ఏదునూరి రమేష్ (27) గా పోలీసులు గుర్తించారు. మృతుడు రమేష్ కు సంవత్సరం క్రితం వివాహం అయినట్టు పోలీసులు తెలిపారు. గతంలో



అతనికి ఫిట్స్ సమస్య కూడా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడి బంధువులకు వెంటనే పోలీసులు సమాచారం అందించి పోస్టుమార్టం నిమిత్తం మృతుని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్.

## సంస్కృతికి వారధులు జానపద కళాకారులు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సంస్కృతికి వారధులు జానపద కళాకారులు అని జానపద గిరిజన విజ్ఞాన పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న అన్నారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకోని శనివారం వరంగల్ హంటర్ రోడ్ లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం ప్రపంచ జానపద దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న సభాధ్యక్షులుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ గిరిజన కళాకారుడు భట్టు కిషన్ కు జానపద కళారత్న పురస్కారాన్ని అందచేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య గడ్డం వెంకన్న మాట్లాడుతూ 1995 సంవత్సరము నుండి జానపద గిరిజన విజ్ఞాన పీఠం వేల మంది కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వంచే ఉచితంగా ఇండ్లు,ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో వారికి ప్రదర్శనలు ఇప్పించి ప్రోత్సహించామని తెలిపారు. కళాకారుల అభ్యున్నతిని కాంక్షించీ పీఠం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జానపద గిరిజన విజ్ఞాన పీఠం సిబ్బంది మహమ్మద్ అలీ ఖాన్,పరిశోధకులు సానబోయిన సతీష్,రాంబాబు,కీరావత్ సుధాకర్, నాసగోని అంజనేయులు , ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈగ వెంకటేశ్వర్లు,గుర్రం రాజమోళి,బొద్దుల వెంకటేశ్వర్లు,కోడూరి రమేశ్, ఎంఏ తెలుగు విద్యార్థులు ,పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి బుట్రెడ్డి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలలో పాల్గొన్న సురవరం, ఏఐఎస్ఎఫ్‌లో వివిధ బాధ్యతలు నిర్వహించి సీపీఐలో జాతీయ స్థాయికి ఎదిగారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, మండల నాయకులు పాండు, ఐలయ్య, శాంతయ్య, రమేష్, యాదగిరి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాలు భేష్...

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జఫర్‌గడ్ వేల్పుగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దైవ దర్శనం కోసం వచ్చే భక్తులకు ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడంపై మహారాష్ట్రలోని సోలాపూర్, హైధరాబాద్, కరీంనగర్ నుండి విచ్చేసిన భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో వచ్చే శనివారాలకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జఫర్గడ్‌లోని పశ్చిమగుట్టపై నెరసిన స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ అద్యక్షులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి విచ్చేస్తున్న భక్తులు అన్నదాన వితరణపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వేయి మంది భక్తులకు భోజన సౌకర్యాలను కల్పించినట్లు ఆయన తెలిపారు. కాగా సోలాపూర్, హైధరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజన్న, నాగరాజు, హరిశంకర్, మురళి, వెంకన్న, అంచూరి శ్రీనివాస్, బోనగిరి శ్రవణ్ కుమార్, అంచూరి యుగందర్, సీతారామయ్య, పట్టూరి శ్రీధర్, శ్రీరాములు, సోమన్న, కమల, అనిత, మాధవి, శ్రావ్య, సమత, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని టెంపుల్ కాలనీ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో 50మంది విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాల దశ నుండే విద్యార్థులు రోజువారీ పనులను నిర్దేశించుకోవాలని, డైరీ రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. దాతల సహకారంతో పేదలకు, విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఇమ్మడి అశోక్, ట్రస్ట్ కోశాధికారి కుమారస్వామి, రఘుపతి, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, సంపత్, సుల్తానా, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్ బహదూర్ వెంకట రామరెడ్డినీ స్ఫూర్తిగా తీసుకుందాం

* మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి
* మనం పైకి రావడం కాదు.. మనతో పాటు మరో పది మందిని పైకి తీసుకురావాలి
* మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**ప్రజాపక్షం/సిద్దిపేట:** రాజ్ బహదూర్ వెంకట రామారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని, మనం కూడా ఇతరులకు సేవ చేద్దామని, ఆయన స్థాపించిన రెడ్డి హాస్టల్ లో చదువుకొని ఈ స్థానంలో ఉన్నానని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రెడ్డి సంక్షేమ భవనంలో హరీష్ రావుతో కలిసి రాజ్ బహదూర్ వెంకట్రామ రెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అన్ని కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం హైదరాబాదులో స్థలాలను కేటాయించారని, మనకోసం 15 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించారనీ, అక్కడ ప్రహరీ గోడ నిర్మించి, హాస్టల్ కోసం భవనం నిర్మిస్తున్నామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జీవోలు తెచ్చి ఆ స్థలాన్ని గుంజుకున్నదని, మూసి రివర్ ఫ్రంట్ కు ఆ స్థలాన్ని కేటాయించిందని, మనం ఐక్యంగా ఉండి ప్రభుత్వాన్ని నిలదీద్దామని అన్నారు. ఇతర కుల సంఘాలకు కేటాయించిన స్థలాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి ఆనాడు మొట్టమొదటి హిందూ పోలీస్ కమిషనర్ అని, నిజాం ప్రభుత్వంతో మాట్లాడి రెడ్డి హాస్టల్ ను ఏర్పాటు చేశారని, ఆడపిల్లల కోసం కూడా రెడ్డి కళాశాలను, రెడ్డి హాస్టల్ ను ఏర్పాటు చేశాడని, అక్కడే తన భార్య, చెల్లెలు విద్యను అభ్యసించిందని అన్నారు. ఆయన స్ఫూర్తిగా మనమందరం కూడా విద్యాభివృద్ధికి కృషి చేద్దామని సూచించారు. తనవంతుగా సిద్దిపేటలో నిర్మాణం జరిగే భవనానికి సహకరిస్తానన్నారు. అంతకుముందు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ మనం పైకి రావడం కాదు.. మనతో పాటు మరో పది మందిని పైకి తీసుకురావడమే నిజమైన గొప్పతనం అని, వెంకట రామారెడ్డి ఆ పని చేశారని, నేటి యువత కూడా వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ ఫంక్షన్ హాల్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వెచ్చించాలని రెడ్డి సంఘం కమిటీకి సూచించారు. ఆయన పెట్టిన ఆ హాస్టల్ వల్ల ఎంతో మంది జీవితాలు బాగుపడ్డాయనీ, డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ యాదవ రెడ్డి, ప్రశాంత్ అన్న లాంటి వారు కూడా అక్కడే చదువుకుని ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచారనీ అన్నారు. ముక్కిస పాపిరెడ్డి తానే స్వయంగా ముందుకు వచ్చి పేద విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం రెండు లక్షలు ఇస్తాననడం అభినందనీయమన్నారు. ఈ సమయంలోనే రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరుమల్ రెడ్డి తనవంతుగా ప్రతి సంవత్సరం 51 వేల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. ఆయనను కూడా హరీష్ రావు అభినందించారు.

## అనుమతులు లేకుండా ప్లాట్ల దందా

**ప్రజా పక్షం/ సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ లేఅవుట్‌పై అధికారులు కొరడా ఝుళిపించారు.సర్వే నంబర్లు 374,377, 379,380,381లో శ్రీ వెంకటేశ్వర భవాని ప్లాట్స్ పేరుతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు వేయడం,ప్లాట్లుగా విభజించడం, విక్రయాలకు సిద్ధం చేయడం వంటి పనులు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు.నిబంధనలను పక్కనపెట్టి సాగుతున్న ఈ వ్యవహారంపై గ్రామపంచాయతీ అధికారులు అక్రమ లేఅవుట్ పనులను తక్షణమే నిలిపివేశారు. సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ఉల్లంఘనపై చట్టపరమైన చర్యలకు సిద్ధమయ్యారు.

అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.ముఖ్యంగా, ఆకర్షణీయమైన పేర్లతో అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు నష్టపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్లాట్ కొనుగోలు చేసే ముందు సంబంధిత శాఖల అనుమతులు, లేఅవుట్ చట్టబద్ధతను తప్పనిసరిగా పరిశీలించి కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజు, గ్రామ సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ శ్రీవాణి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** రిజర్వాయర్ల లో చేపలు పట్టకూడదన్న మత్స్యశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ చేపలు పట్టిన చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామానికి చెందిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చంద్లాపూర్ మత్స్యశాఖ సభ్యులు శనివారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి పిల్లి చంద్రబాబు, పిల్లి సుమన్ అనే ఇరువురు వ్యక్తులు రంగనాయక సాగర్ రిజర్వాయర్లో చేపలు పట్టడమే కాకుండా ఎందుకు పట్టారని ప్రశ్నించిన మత్స్యకారులపై, ముదిరాజ్ కుల సభ్యులపై విచక్షణారహితంగా దూషించారని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ కుల సభ్యులను, మత్స్యశాఖ సొసైటీ సభ్యులను దూషించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దోళ్ల ఐలయ్య, పిల్లి ప్రభాకర్, ఏ. నరేష్, బి.నర్సింలు, డి. శ్రావణ్, బి.గణేష్, ఎం. గణేష్, పి.నాగరాజు, బి. ప్రకాష్, బి అరుణ్, పి. కనకయ్య,పి.శేఖర్, కమలాకర్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా చంద్రోత్సవం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రావణ మాసం మొదటి శనివారం పురస్కరించుకుని సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్ ఆలయ కమిటి ఛైర్మన్ పెద్దపులి ఆంజనేయులు గ్రామ పురోహితులు శాస్త్రుల చండిశర్మ గ్రామస్థుల ఆధ్వర్యంలో చంద్రోత్సవం, అభిషేకాలు, ప్రత్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు పాడిపంటలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు స్వామి వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగళపర్తి స్వామియాదవ్, మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, రాఘవరెడ్డి, బొందిల శ్రీనివాస్‌గౌడ్, మంగళపర్తి భిక్షపతి, అందె హనుమంతు, శ్రీధర్‌గౌడ్, గుల్లయ్యగారి సుదర్శన్, పెద్దపులి సతీష్, జనుముల గణేష్, గుర్రాల బాలేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన

**ప్రజాపక్షం /కొండాపూర్ :** మండల పరిధిలోని గంగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐఐటి కంది విద్యార్థులు ఉన్నత విద్య కేరీర్ అవకాశాలపై అవగావన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేలా పలు అంశాలను వివరించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎలా చేరుకోవాలో విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించారు. పదో తరగతి అనంతరం అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు ,ఉన్న విద్యా అవకాశాలు ప్రవేశ పరీక్షలు కరిర్, ఎంపికలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ ఆసక్తి ప్రతిభకు అనుగుణంగా లక్ష్యాలను ఎంచుకుని నిరంతరం కృషి చేస్తే ఉన్నత శిఖరాలను ఆదిరోహించవచ్చని ఐఐటి కంది విద్యార్థులు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, ఉన్నత విద్యపై ఆసక్తి మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటి విద్యార్థులు ,పృథ్వీరాజ్, హర్షిత్, సాయికుమార్, శ్రీనిధి ప్రియ కీర్తి, నవ్య, దీక్షిత ,గంగారం, పాఠశాల ప్రధానోప్యాధ్యాయులు ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలు పరిశీలన

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సిరిసిల్ల వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మండల పరిధిలోని అలీరాజీపేటలో రైతులు సాగు చేసిన ఆరుతడి పంటలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూరగాయాలు, పప్పుదినుసులు, పత్తి సాగులో తీసుకోవాల్సిన సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు వారు వివరించారు. ఎల్‌నినో ప్రభావం మూలంగా తీవ్రవర్షా భావం ఏర్పడినందున తక్కువ నీటి ఆధారిత పంటల సాగుపై రైతులు దృష్టిసారించాలన్నారు.

## కదం తొక్కిన పాలిటెక్నిక్ విద్యార్థులు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం గోమారం గ్రామ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రభుత్వం తీసుకువచ్చిన శక్తి స్కీంను వెనక్కి తీసుకోవాలని నిరసన గళం వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన శక్తి స్కీంతో తమకు నష్టం కలుగుతుందని, జీఓ నంబర్ 97 వల్ల పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ నిర్వీర్యమవుతుందన్నారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ పలు నినాదాలు చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో లో వోల్టేజి కారణంగా రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ నీరుడు తుల్చమ్మ బిక్షపతి స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి నూతనంగా మరో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు అచ్చంపేట గ్రామానికి నూతనంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీంతో సాగు, త్రాగునీరు అందించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. సందర్భంగా నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డికి, విద్యుత్తు అధికారులకు సర్పంచ్ నిరుడు తుల్చమ్మ బిక్షపతి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆంజనేయులు, కృష్ణ, భూమయ్య, రాజు, ప్రవీణ్, పాల్గొన్నారు.

## పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట పట్టణంలో వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లను, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించి చిన్నపిల్లలకు, మహిళలకు, వృద్ధులకు ఆసుపత్రి పరిసరాలలో ఇబ్బందులు కలిగించే తరుణంలో సిద్దిపేట పోలీసు యంత్రాంగం సిపి రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పట్టణంలో 240 మోడిఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని వాహనాల నుండి తొలగించి, కేసు నమోదు చేయడమైనది, ఇలా సేకరించిన 240 మోడిఫైడ్ సైలెన్సర్లను శనివారం స్థానిక బిజెఆర్ చౌరస్తా నందు రోడ్డు రోలర్ తో తొక్కించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి రశ్మీపేరమాల్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించకూడదని సూచించారు. పటాకా సౌండ్స్ వచ్చేలా ఏర్పాటు చేసిన సైలెన్సర్లను వారి వాహనాల నుండి తొలగించి వారిపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. మాడిఫైడ్ సైలెన్సర్లపై లేదా పోలీస్ సైరన్ ను వినియోగిస్తున్న వారి ఫోటోను తీసి ఆ సమాచారాన్ని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ 8712667410 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు. సిద్దిపేట ప్రజలందరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఒక్క సిగ్నల్ జంప్ చేసిన ప్రాణనష్టం కలిగే ఛాన్స్ ఉండచ్చు అని , ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదు , ట్రిపుల్ రైడింగ్ చేయకూడదు అని సూచించారు. దగ్గరి ప్రయాణం అని హెల్మెట్ పెట్టుకోకుండా నిర్లక్ష్యం చేయకూడదు , తప్పకుండా హెల్మెట్ ధరించండి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు , సిబ్బంది పాల్గొన్నారు.

## బీడి కార్మికుల చేయూత పింఛన్ దరఖాస్తులను స్వీకరించాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చేయూత నూతన పించన్‌ల ప్రక్రియలో భాగంగా వృద్ధులు, బీడి కార్మికుల దరఖాస్తులను స్వీకరించాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన పించన్‌ల ప్రక్రియలో భాగంగా పేద వర్గాల ప్రజలను విస్మరించడం అంతేకాకుండా వృద్ధులు, బీడి కార్మికుల దరఖాస్తులను స్వీకరించకపోవడం భాధకరమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చేయూత పింఛన్‌లో వృద్ధులు, బీడి కార్మికుల దరఖాస్తులను స్వీకరించేలా పోర్టల్‌లో, అన్లైన్‌లో వెసులుబాటు కల్పించాలని దరఖాస్తులకు విధించిన గడువును పెంచి నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని అన్నారు.ఎన్నిక హయంలో మేనిఫేస్టోలో ఇచ్చిన హామీలను తక్షనమే అమలు చేయాలని సిపిఎం పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి సాయికృష్ణ, బోనగిరి లింగం, సంగ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద వాడికి స్మార్ట్ రేషన్ కార్డులు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** అర్హులైన ప్రతి పేదవాడికి నూతనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివలక్ష్మి స్పష్టం చేశారు. శనివారం జగదేవ్‌పూర్‌లో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఒక పేద వాడికి రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అర్హులైన పేదలందరికి నూతన రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు ప్రారంభించి ప్రజారంజాక పాలన సాగిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసరావు, గాల్‌రెడ్డి, వేంకటేశం, అబ్బు, రాము, నర్సింహారెడ్డి,దయాకర్‌రెడ్డి, నర్సింలు, అజీస్, మహేష్, విష్ణుప్రియ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కందిపంటలో రైతులకు సస్యరక్షణ అవగాహన

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మెదక్ జిల్లా, అల్లాదుర్గ్ మండలం, ముస్లాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్ శనివారం రైతు గొల్ల బీర్ల మొగులయ్య పొలంలో కంది పంటలో సమగ్ర పోషక యాజమాన్యం (ఐఎన్ఎం)పై క్లస్టర్ డెమో నిర్వహించారు. 45 రోజుల పంట దశలో 19:19:19 నీటిలో కరిగే ఎరువును లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున ఆకులపై పిచికారీ చేసే విధానాన్ని రైతులకు సమతుల్య పోషక యాజమాన్యం, సరైన సమయంలో ఆకులపై ఎరువుల పిచికారీ చేయడం ద్వారా పంట ఎదుగుదల దిగుబడిని మెరుగుపరచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నవనీత, లక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణాన్ని తెలియజేసే యంత్రాన్ని ప్రారంభించిన రైతులు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల పరిధిలో గల బహిరందిబ్బ గ్రామంలో శనివారం షణ్ముఖ కంపెనీ ఆధ్వర్యంలో పైలాట్ ప్రాజెక్ట్ రైతు నరసప్ప వ్యవసాయ క్షేత్రంలో ప్రారంభించారు. దీని వలనా రైతులకు ఉపయోగాలు వాతావరణ సూచనలు పంట యొక్క దశలు, పంటలకు వచ్చే పలు రకాల వ్యాధులు పురుగుల గురించి తెలీయచేస్తుంది రైతులు తెలిపారు.

## ఇంటర్ పూర్తయిన వారికి 25న జాబ్ మేళా

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు హెచ్ సీ ఎల్ టెక్నాలజీ వారు నిర్వహిస్తున్న టెక్ బీ ప్రోగ్రాం కోసం మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 25న 2026 (మంగళవారం) సమయం ఉదయం 11:30 గంటలకు హన్మకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఐసీఎస్సెస్ కంప్యూటర్ కేంద్రంలో అర్హత పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ఎంపికకు గాను 20252026 విద్యా సంవత్సరంలో ఎంపీసీ, జనరల్, ఒకేషనల్ ఏ గ్రూపులో ఇంటర్ పూర్తి చేసినా అర్హులే. ఇంటర్ పరీక్షల్లో 75 శాతం మార్కులుంటే చాలునని తెలిపారు. టెక్బీ ప్రోగ్రాంలో ఎంపికయిన వారికి సాఫ్ట్ వేర్ ఉద్యోగంతో పాటు డిగ్రీ కూడా పూర్తి చేసుకోవచ్చునని,జీతం సంవత్సరానికి 2.2 నుండి 2.5 లక్షలుంటుందని,అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకురావాల్సిన సర్టిఫికేట్లు పదవతరగతి, ఇంటర్ ఉత్తీర్ణత, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ కలిగి ఉండాలని తెలిపారు.మరిన్ని వివరాలకు జిల్లా ఇంఛార్జ్ నరేష్ 7569177071 / 79818 34205 ను సంప్రదించవచ్చునని తెలిపారు.

## గుజ్జుల రవీందర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో గుజ్జుల రవీందర్ జన్మదిన వేడుకలను పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్,తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు పాల్గొని మాట్లాడుతూ పత్రిక రంగంలో ఎనలేని సేవలు అందిస్తూ,ప్రజల మన్ననలు పొందుతూ ఇంకా పై స్థాయికి ఎదగాలని కోరుకుంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని కోరుతున్నానని తెలిపారు.ఈ జన్మదిన వేడుకల్లో జర్నలిస్టు మిత్రులు,రైతు రక్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో పగడాల

**ప్రజాపక్షం /నడికూడ :** నడికూడ మండలం చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు చర్లపల్లి గ్రామంలో నిర్వహించుచున్న శ్రీ భూలక్ష్మి సమేత భువనేశ్వరి స్వామి బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి స్వామివారిని దర్శించుకుని, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, గోగుల రాజిరెడ్డి, ప్రవీణ్, మధుసూదన్ రెడ్డి, యాదగిరి, కుమార్ స్వామి, బుచ్చి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అనిల్, వెంకట్రెడ్డి, రాజా రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 22ఏ భూముల జాబితాపై సమగ్ర విచారణ జరపాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** జిల్లాలో జీవో 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన తప్పిదాలు, అక్రమ చేర్పులు,అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు.అలాగే శనివారం నత్తి మల్లేష్ ముదిరాజ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి తూప్రాన్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22ఏ జాబితాలో చేర్చిన,తొలగించిన భూముల వివరాలను గ్రామం,మండలం,సర్వే నంబర్ వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ధరణి/భూభారతి డిజిటల్ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి, తప్పుగా నిషేధిత జాబితాలో చేరిన భూములను గుర్తించి రైతులకు,యజమానులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అక్రమాలకు బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన, అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, మొత్తం వ్యవహారం పై స్వతంత్ర న్యాయ విచారణ లేదా సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షులు జానకిరామ్,మండల అధ్యక్షులు పోచయ్య ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కుంట రాజు, మనోహరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో కిరాణా షాపులో అగ్నిప్రమాదం



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్లకల్ గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా కిరాణా, ఫాస్ట్‌ఫుడ్ దుకాణం దగ్ధమైంది. శనివారం తెల్లవారుజామున షాపులో మంటలు చెలరేగడంతో స్థానికులు వెంటనే దుకాణ యజమాని వర్గంటి నాగేష్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకునేలోపే షాపులోని కిరాణా సరుకులు, ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్లు దుకాణ యజమాని నాగేష్ తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాను నిలిపివేయాలి



**ప్రజాపక్షం/ములుగు:** జిల్లాలో అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా వ్యవహారంపై బిఆర్ఎస్ నాయకుడు, మాజీ రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి చేసిన ఆరోపణలు నిజమని ఎన్‌జిటి స్టే ఉత్తర్వులతో స్పష్టమైందని బిఆర్ఎస్ నాయకుడు తాడ్వాయి మాజీ జడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ములుగులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇసుక తవ్వకాల వ్యవహారంపై సతీష్‌రెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని వివిధ సంఘాలు సైతం ఫిర్యాదులు చేశాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎన్‌జిటి తవ్వకాలపై స్టే విధించడం ద్వారా తమ ఆరోపణలకు బలం చేకూరిందన్నారు. సతీస్‌రెడ్డిపై కొంత మంది చేస్తున్న వ్యాఖ్యలు, బెదిరింపుల ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు బలమైన నాయకుడిగా ఉన్న సతీష్‌రెడ్డి గొంతు నొక్కేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాంటి చర్యలకు పాల్పడితే బిఆర్ఎస్ పార్టీ శక్తిని మొత్తం ఉపయోగించి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎన్‌జిటి ఆదేశాలు వెలువడే నాటికే సుమారు 15లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వి బయటకు తరలించారని ఆరోపించారు. ప్రస్తుతం కూడా ఇసుక గుట్టలు కనిపిస్తున్నాయని, లారీల ద్వారా ఇసుక రవాణా కొనసాగుతోందని పేర్కొన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను వెంటనే నిలిపివేయాలని కలెక్టర్, గనులు, భూగర్భ వనరుల శాఖ అధికారులను కోరారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాఖీ పండుగపై అపోహలు వీడండి

### శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

### ఆగస్టు 28న రాఖీ పండుగ:పౌర్ణమి తిథిపై స్పష్టత

**ప్రజా పక్షం /ఎల్కతుర్తి :** రాఖీ పండుగను ఎప్పుడు నిర్వహించాలనే విషయంలో ప్రజల్లో నెలకొన్న అపోహలను వీడాలని వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు.ఆగస్టు 27, 28 తేదీల్లో పౌర్ణమి తిథి ఉండటంతో రాఖీ పండుగ నిర్వహణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.పౌర్ణమి తిథి ఆగస్టు 27న ఉదయం 9:08 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 28న ఉదయం 9:48 గంటలకు ముగుస్తుందని తెలిపారు.శాస్త్రోక్తంగా పౌర్ణమి తిథి ఆధారంగా ఆగస్టు 28న రాఖీ పండుగ నిర్వహించుకోవడం సముచితమని సదానిరంజన్ సిద్ధాంతి వివరించారు. అలాగే ఆగస్టు 28న ఉదయం 6:23 నుంచి 9:48 గంటల వరకు, మధ్యాహ్నం 12:14 నుంచి 1:05 గంటల వరకు రాహు కేతు దోష నివారణకు పూజలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకుండా, శాస్త్రోక్తమైన వివరాలను తెలుసుకుని రాఖీ పండుగను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

## జనగామ పట్టణంలో చైన్ స్నాచింగ్

**ప్రజాపక్షం – జనగామ :** జనగామ గిర్నిగడ్డ ప్రాంతానికి చెందిన ఓ మహిళ మెడలో నుండి గుర్తు తెలియన వ్యక్తులు మూడున్న తులాల బంగారాన్ని దొంగిలించి ఉడాయించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో నడుచుకుంటు వెళ్తుండగా స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు యువకులు ఈ సంఘటనకు పాల్పడ్డారు. జనగామ మండలం మరిగడి గ్రామానికి చెంఈదిన కాసాని రజిత భర్తతో కలిసి గిర్నిగడ్డలో ఉంటుంది. భర్త బాలరాజు ఆటో నడుపుతుండగా రజిత కూలీ పనులు చేస్తుంది. పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఇద్దరు యువకులు చైన్‌స్నాచ్ పాల్పడ్డారు. నడుచుకుంటు వెళ్తున్న మహిళలు ఏదో అడిగినట్లే అడిగి మెడలోని గొలుసుతో ఉడాయించారు. విషయంలో తెలుసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సిపి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వయించడంతో పాలు సిసి పుటేజీల ఆధారంగా దొంగల్ని గుర్తించే ప్రయత్నం చేశారు.

# రైతులు పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మార్కెట్‌లో అందుబాటులో ఉన్న బీపీటీ 5204, హెచ్‌ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్‌ఎం1638, కేఎన్‌ఎం 7715, ఆర్ఎన్ఆర్15048, డబ్ల్యూజీఎల్ 44 తదితర రకాల విత్తనాలతో సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి తెలిపారు. విత్తనాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోకపోతే పంట విక్రయ సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆన్లైన్లో పంట వివరాలను నమోదు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ 500 రూపాయలు వస్తాయని స్పష్టం చేశారు.

## నిరుపేదల భూముల, కుంటల పరిశీలన

### -సంగారెడ్డి ఆర్డీఓ, పీసిబి ఇఇ లు

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** కంది మండల్ ఎర్దనూర్ గ్రామంలోని క్రషర్ కంపెనీలు ,నిరుపేదల భూములను ,కుంటలను ,ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి నిర్వహిస్తున్న వివరాలను శనివారం సంగారెడ్డి ఆర్డీఓ , పీసిబి. ఇఇ మైనింగ్ ఏడీలు,విచ్చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేదల భూములను చట్టాలకు విరుద్ధంగా క్రషర్లకు తీసుకోవడం ,నీటి కుంటను ధ్వంసం చేయడంపై చట్టపరమైన చర్యలు తీసుకొని వాటిని రద్దు చేయాలని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపిఎం మండల కార్యదర్శి ,నీరుడి శ్రీనివాస్ ,గ్రామస్థులు,బి. శేఖర్, బాలకృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే యజమాని పై కేసు నమోదు

**ప్రజాపక్షం/రేగోడు:** జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రేగోడ్ మండల కేంద్రంలో బసవేశ్వర చౌక్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్లను పరిశీలించారు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహన నడిపితే చర్యలు తీసుకుంటమని అన్నారు మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన ఓనర్ల పై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ పోచయ్య మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటమని ఎస్ఐ పోచయ్య అన్నారు ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు

## చట్టం ఎవరికి చుట్టము కాదు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండల కేంద్రంలో గల చిల్వేరా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ సేవా సంస్థ అవగాహన సదస్సు లో భాగంగా శనివారం ఏర్పాటుచేసిన సందర్భంగా ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సుచరిత పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి వయోవృద్ధుల దినోత్సవం లో భాగంగా వ్యవసాయ చట్టాలు రైతు సంక్షేమ పథకాల పై ప్రాంతీయ భాషల్లో అనువదించారు. చట్టం ఎవరికి చుట్టము కాదు చట్టం ముందు అందరూ సమానులే ప్రజలంతా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శశిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మి, కార్యదర్శి లింగప్ప గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టుకుందాం – సర్పంచ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భవిష్యత్తులో వర్షాలు తగ్గి నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలు ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై అప్రమత్తంగా ఉండాలని బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు పిలుపునిచ్చారు. నీటి ప్రతి బిందువును పొదుపుగా వినియోగిస్తూ వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలు పెంచేందుకు గ్రామ ప్రజలందరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరు నీటిని సంరక్షించాల్సిన బాద్యత ఉందని నర్సింగరావు అన్నారు. నీటిని కాపాడితేనే మన భవిష్యత్తును కాపాడినట్లే అని పేర్కొన్నారు.

## బీసీ – ఏలోకి ముదిరాజుల మార్పుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ముదిరాజ్ సమాజానికి గర్వకారణమని బీసీ మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు రెడ్డబోయిన హరికుమార్ ముదిరాజ్ అన్నారు. మహనీయుల చరిత్రను గుర్తించి జయంతులను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమేనని, అదే సమయంలో ముదిరాజ్ సమాజానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రధాన హామీ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్పును కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేత

**ప్రజాపక్షం/తాడ్వాయి:** తాడ్వాయి మండల పరిధిలోని లింగాల గ్రామ పంచాయతీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగుడైన ఓకే సాకేత్‌కు శనివారం గ్రామ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ వీల్ చైర్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం, ఐసీడీఎస్ ద్వారా అందే సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగులకు అండగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడెం రాజేష్, అంగన్‌వాడీ సూపర్వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్ సరోజన, బీపీఎం ఓకే నాగేశ్వరరావు, వార్డు సభ్యుడు చేపల సురేష్, మాజీ ఎంపీటీసీ రాజు, కృష్ణ, పూనం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ చాట్‌బట్‌కు ఏఐ అనుసంధానం

**ప్రజాపక్షం/ములుగు:** విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువలో సేవలు అందించేందుకు టిజి ఎన్పిడిసిఎల్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుందని ములుగు సర్కిల్ ఎస్‌ఈ బి బిక్షపతి తెలిపారు. 24 గంటలు, ఏడు రోజులు అందుబాటులో ఉండే ఏఐ వాట్సాప్ చాట్‌బట్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్ ఫిర్యాదులు, బిల్లింగ్, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్, సోలార్ తదితర సేవలకు సంబంధించిన సమాచారాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా పొందవచ్చని తెలిపారు. ఇందుకోసం 8712481489 నంబర్‌ను మొబైల్‌లో సేవ్ చేసుకొని వాట్సాప్‌లో హాయ్ అని సందేశం పంపితే అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవచ్చన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు టోల్‌ఫ్రీ నెంబర్ 1912, ఏఐ వాట్సాఫ్ చాట్‌బాట్, మొబైల్ యాప్, వెబ్‌సైట్ తదతర డిజిటల్ సేవలను బలోపేతం చేసినట్లు బిక్షపతి తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత అధికారులకు చేరవేయడంతో పాటు పరిష్కార ప్రక్రియను పర్యవేక్షించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. వినియోగదారుల సంతృప్తే సంస్థకు అత్యంత ప్రాధాన్యమని, ప్రతి వినియోగదారుడికి వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్రృతంగా వినియోగిస్తున్నామని ఎస్‌ఈ పేర్కొన్నారు. ప్రజలు డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను సులభంగా నమోదు చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**ప్రజాపక్షం/తొర్రూరు:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని శ్రీనివాస ఏసీ కన్వెన్షన్ హాల్‌లో భార్గవి ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జాటోతు జ్యోతి సాయికృష్ణ ఆధ్వర్యంలో ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిరాథోడ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఒకేషనల్ కోర్సుల ద్వారా వైద్యరంగంలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. అఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధీర్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ శంకర్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ నంద, డాక్టర్ మానస, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరినాయక్, కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, వైస్ ప్రిన్సిపల్ శారద, గిరిజన నాయకులు జాటోతు స్వామినాయక్, చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు రాము, శ్రీలత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** వికలాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి నియోజకవర్గం ఘనపురం మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు విజయ్ భాస్కర్ కు ప్రభుత్వం సబ్సిడీ పథకం కింద జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన 2,70,000/ రూపాయల విలువ గల ఆటోను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,వికలాంగుల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. వికలాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు



చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విజయ్ భాస్కర్ తమకు ప్రభుత్వం ద్వారా ఆటో మంజూరు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆటో తమ కుటుంబ జీవనోపాధికి ఎంతో దోహదపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి సురవరం సుధాకర్‌రెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రజల కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నడిపిన ప్రజల మనిషి సురవరం సుధాకర్‌రెడ్డి అని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సీపీఐ తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్ అన్నారు. సిపిఐ అగ్ర నాయకులు, ఎర్రజెండా ముద్దుబిడ్డా, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు, ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకల సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం సీపీఐ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితమంతా రైతులు,



కూలీలు, కార్మికులు, మధ్య తరగతి ప్రజల హక్కుల కోసం అంకితమిచ్చారని అన్నారు. విద్యార్థులు, యువజనులు సురవరం సుధాకర్‌రెడ్డి పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. సురవరం ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గణపురం లక్ష్మణ్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్‌కుమార్, పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, పేరబోయిన క్రాంతి, రాసాల యాకయ్య, పనికెర కుమార్, బి.యాకయ్య, టిల్లు, నారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తవేరు చేసే యంత్రం కోసం షెడ్‌నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మానుకోట మున్సిపాలిటీ, 26వ వార్డులో ఉన్న డంపింగ్ యార్డ్ నందు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహకారంతో, స్థానిక 26వ వార్డు కౌన్సిలర్ మాలోతు శ్రీదేవి బాలునాయక్ గారి ఆధ్వర్యంలో సుమారుగా



రూ.15లక్షల77వేల వ్యయంతో డిఆర్‌సిసి షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ షెడ్డు నిర్మాణం చేయడానికి ముఖ్య ఉద్దేశం, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చెత్తను వాహనాలలో సేకరించి, ప్రతిరోజు డంపింగ్ యార్డ్ కు తీసుకొని వస్తున్నారు. కాబట్టి ఆ చెత్తను, అప్పటికప్పుడు వేరు చేయడానికి ఉపయోగించే అడ్వాన్స్ మిసినరీ పెట్టడం కోసం ఈ షెడ్డు నిర్మాణాన్ని మొదలు పెట్టడం జరుగిందని వార్డు కౌన్సిలర్ శ్రీదేవి బాలునాయక్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి డంపింగ్ యార్డ్ లో చెత్తను వేయడం వల్ల, చెత్త మొత్తం పేరుకు పోయి, దుర్వాసన వస్తోందని, డంపింగ్ యార్డ్ పరిసరాలను శుభ్రంగా చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ శంకుస్థాపన మహోత్సవానికి అజ్మీర సురేష్ , మాలోతు బాలునాయక్, అజీర శ్రీకాంత్ , శ్యాం ప్రసాద్ , రమేష్ , సూర్నేని రాము, మార్గం శైలజ గారు, యాదవ్ , రవి నాయక్, అనిల్ జాన్సన్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులలో వరి సాగు వద్దు:ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/మరిపెడ:** ప్రస్తుతం తెలంగాణలో వర్షభావ పరిస్థితులు నెలకోన్నాందున రైతులు వరి సాగు చేయవద్దని ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు.శనివారం మరిపెడ ఎడిఎ కార్యలయంలో నిర్వాహించిన ఆత్మకమిటి సమావేశానికి ముఖ్య అతిధిగా అయన హజరై మాట్లడుతూ,ప్రస్తుత ఎల్‌నినో వర్షభావ పరిస్థితులలో తక్కువ నీటితో సాగు చేసే పంటలను మాత్రమే వేసుకోవాలనీ,సాంప్రదాయ వరి సాగు తగ్గించుకోని,పప్పుధాన్యలు, నూనెగింజలు,కూరగాయల సాగు పైన దృష్టి సారించాలనీ పిలుపునిచ్చారు. సాగులో సాంకేతిక మెలుకువలు పాటించి, తక్కువ రసాయన వినియెగంతో ఆధిక లాభాలు పోందాలనీ, సేంద్రియ పద్దతిలో వ్యవసాయం చేసి భూసారం కాపాడేవిధంగా రైతులకు ఆయ మండల కేంద్రలలో నిపుణులతో రెండు రోజుల శిక్షణ తరగతులు,ఇతర కార్యక్రమాలు ఆత్మకమిటి అధ్వర్యంలో నిర్వాహిస్తున్నందు రైతులు సద్వినియెగం చేసుకోవాలనీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎడిఎ మురళి,టెక్నికల్ ఎఓ శ్రీదేవి,ఆత్మకమిటి సభ్యులు,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో శనివారం సర్ఫ్ డిఆర్‌డిఏ ద్వారా మంజూరైన సబ్సిడీ వెదురు మొక్కలను స్థానిక సర్పంచ్ ఎల్పుల సరిత ఆధ్వర్యంలో రైతులు కేతక్క,స్వరూప,రాజక్కలకు పంపిణీ చేసారు.ఈ సంధర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ..వర్షాభావ ప్రతికూల పరిస్థితులతో ప్రభుత్వం సబ్సిడీ కింద అందిస్తున్న వెదురు మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే వీబిజి రామ్ పథకం ద్వారా రైతులకు15 గుంటల భూమికి రూ. 15వేల వరకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ శశికాంత్,వివోఏ మొండయ్య, నాయకులు సురేందర్,సమ్మయ్య,రైతులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల అధ్యక్షుడు జంపాల ప్రభాకర్ ఆధ్వర్యంలో చల్వాయి క్రాస్ రోడ్డు నుండి పసర వరకు బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా ఆహ్వాన కమిటీ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ మాట్లాడుతూ సెప్టెంబర్ 15 తేదీన జరగబోయే ములుగు జిల్లా మహాసభను నూతన కమిటీ ఎన్నికను అత్యంత అధిక సంఖ్యలో నాయి బ్రాహ్మణ సోదరీ సోదరీమణులు హాజరై మన హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది కావున నూతన కమిటీలో యువకులు ముందుకొచ్చి అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకొని యువత ముందు వరుసలో ఉండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పసర గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందరావుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు జిల్లా మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగిందిగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**ప్రజాపక్షం/గూడూరు:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే పోలీసుల లక్ష్యంగా అని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో బాగంగా 2 కే రన్ ఫర్ డ్రగ్స్ ఫ్రీ సోసైటిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గూడూరు పరిధిలోని పాఠశాలలు కళావాలకు చెందిన 1000 మందికి పైగా విద్యార్థులు యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గోన్నారు. యుఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ జెండా ఊపి 2కే రన్ ను పారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను నిర్థేశించుకుని వాగి సాధనకు కష్టపడాలని సూచించారు. డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పటడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు బానిసలైతే జీవితాంతం తీవ్రపరిణామాలను ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు.డ్రగ్స్ వినియోగం అక్రమ రవాణా విక్రయాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా గంజాయి టెస్టింగ్ కిట్ పనితీరును విద్యార్థులకు ప్రదర్శించి మాదకద్రవ్యాల వినియోగాన్ని గుర్తించే విధానంపై అవగాహన కల్పించారు.యువత ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. డ్రగ్స్‌ను విక్రయించడం సరఫరా చేయడం రవాణ చేయడం వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే ఎన్ డిపిఎస్ చట్టం ప్రకారం కఠనమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ సృష్టం చేశారు. మాదకద్రవ్యాల కేసుల్లో చిక్కుకోవడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలతో పాటు విదేశీ ప్రయాణాల వంటి అవకాశాలపైనా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు రవాణా విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారికి రూ 5000 వరకు నగదు బహుమతి అందజేస్తామని సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని యాంటి డ్రగ్స్ హెల్ప్ లైన్ 8712656999కు తెలియజేయాలని సూచించారు. ఈకార్యక్రమానికి ముందుగా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు యువతతో కలిసి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ తిరుపతిరావు సీఐ వినయ్ కుమార్ ఎస్సైలు రమేష్ బాబు రాజుకుమార్ కోటేశ్వర్ కాంతి కిరణ్ ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి ఎర్త్ లీడర్‌గా ఎదగాలి



**ప్రజాపక్షం, తొర్రూరు :** ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తించి భూమిని రక్షించే నిజమైన ఎర్త్ లీడర్‌గా ఎదగాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.సత్యనారాయణమూర్తి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ, పర్యావరణ సంస్థ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన లీడ్ ఎర్త్ లీడర్స్ కోసం ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని స్కూల్ ఎర్త్ క్లబ్స్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా తొర్రూరులోని నితిన్ భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి ఎ.సత్యనారాయణమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి సీజీఆర్ సంస్థ ప్రముఖులు, విద్యాశాఖ అధికారులు, సామాజిక వేత్తలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మదర్ ట్రీ వద్ద సీజీఆర్ సంస్థ ప్రముఖులు ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా విద్యార్థులను చైతన్యవంతం చేస్తామని ప్రతిన బూనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో స్థిరమైన మార్పు తీసుకురావాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎంపిక చేసి వారిలో నాయకత్వ లక్షణాలు, పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు నేర్చుకున్న పర్యావరణ విలువలను తమ కుటుంబాలకు, గ్రామాలకు తీసుకెళితే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. భావి తరాలకు పరిశుభ్రమైన ప్రకృతిని అందించాలంటే చెట్ల పెంపకం, సహజ వనరుల సంరక్షణ, పర్యావరణ హిత గృహ నిర్మాణం, ప్రకృతి అనుకూల జీవనశైలిని ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. సీజీఆర్ పర్యావరణ సంస్థ అధ్యక్షురాలు కె.లీలాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణ స్పృహను పెంపొందించడం, ప్రతి పాఠశాలల్లో ఎర్త్ క్లబ్ ఏర్పాటు చేయడంపై అవగాహన కల్పించారు. ప్రతీ విద్యార్థి ఒక యంగ్ ఎర్త్ లీడర్‌గా ఎదగాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్.ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యలో పర్యావరణ విద్యను అనుసంధానం చేయడంపై విద్యార్థుల పాత్రపై పలు సూచనలు చేశారు. వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు వందేమాతరం రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలో విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అవుతూ ప్రతీ ఒక్కరూ చెట్లను నాటడంతో పాటు మరొకరికి అవగాహన కల్పించే విధంగా ఎదగాలన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాన్ని అండగా

**ప్రజాపక్షం/గూడూరు;** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్నాడు ఉద్యమనేత రామన్న నాయక్ గూడూరు మండలం ఏపూర్ గ్రామానికి చెందిన ధరావత్ దేవేందర్ తల్లి సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో తెలంగాణ ఉద్యమకారుడు ఎన్‌టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్న రామన్న నామక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 50 కేజీల బియ్యాన్ని అందజేయడంతో పాటు ఆర్థిక సహాయం చేశారు. కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.

## ఆత్మ బడ్జెట్ ప్లాన్ అమలు చేయాలి:ఎడిఎ మురళి

**ప్రజాపక్షం/మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ఎడిఎ కార్యాలయంలో శనివారం ఆత్మకమిటి,వ్యవసాయ శాఖల అధ్వర్యంలో ఆత్మకమిటి సభ్యులకు,వివిధ మండలాల వ్యవసాయ శాఖ అధికారులకు ఆత్మబడ్జెట్ పైన ప్రణాళిక, అవగహన కార్యక్రమం నిర్వాహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మురళి మాట్లడుతూ, వచ్చే వారం రోజులలో అన్లాల్ వారిగా విభాజించి ట్రైనింగ్, స్కూల్‌ఫామ్స్, డిమాండ్ స్టేషన్స్ పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మడైరెక్టర్‌లు, వివిధ మండలాల ఈఈకారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్సైగా చల్లా యాదవ రెడ్డి

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్సైగా చల్లా యాదవరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు.సీసీఎస్ విభాగం నుంచి బదిలీపై ఆయన గూడూరు పోలీస్ స్టేషన్‌లో సెకండ్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా గూడూరు సీఐ వినమ్ కుమార్ ఎస్సై రమేష్ బాబు ను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సెకండ్ ఎస్సై చల్లా యాదవరెడ్డి మాట్లాడుతూ గూడూరు మండల ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యలను కప్పటికప్పుడు పరిష్కరించేందుకు పోలీస్ సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని చట్టపరంగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ జట్ల ఎంపిక పోటీలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశానుసారం జిల్లాలోని సివిల్ సర్వీసెస్ (ప్రభు) ఉద్యోగులకు భారత ప్రభుత్వము ప్రతి సంవ త్సరం అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ నిర్వహిస్తుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా 202627 సంవత్సరానికి గాను నిర్వహించే అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనాలనుకునే అభ్యర్థులు ఈ సెప్టెంబర్ 8, 9వ తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ఎంపిక కావలిసి ఉంటుందని పేర్కొన్నారు. క్రింద తెలిపిన వివిధ క్రీడా పోటీల లో సెలెక్షన్స్ ఉంటాయి. 1.అథ్లెటిక్స్(మెన్ విమెన్) 2. క్రికెట్ (మెన్) 3.చెస్(మెన్ విమెన్)4. క్యారమ్ (మెన్ విమెన్) 5.హాకి (మెన్ విమెన్) 6.పవర్ లిఫ్టింగ్(మెన్ విమెన్) 7. స్విమ్మింగ్(మెన్ విమెన్) 8. టెన్నిస్ (మెన్ విమెన్) 9.వాలి బాల్ (మెన్ విమెన్) 10.వెయిట్ లిఫ్టింగ్ (మెన్ విమెన్) 11.బెస్ట్ ఫిసిక్ 12.రెస్లింగ్ (మెన్ విమెన్) 13.ఖో ఖో (మెన్) 14.యోగా(మెన్ విమెన్). 15. లాన్ టెన్నిస్ (మెన్ విమెన్) 16. బాస్కెట్ బాల్ (మెన్ విమెన్) 17. షటిల్ బ్యాడ్మింటన్ (మెన్ విమెన్) 18. కబడ్డీ (మెన్ విమెన్).19. పుట్ బాల్ (మెన్). కావున జిల్లాలో ఆసక్తి గల సివిల్ సర్వీసెస్(ప్రభుత్వ ఉద్యోగులు) ఉద్యోగులు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము రూమ్ No.F25/A, జిల్లా కార్యాలయాల సముదాయము, మంజూర్ నగర్, భూపాలపల్లి లో సెప్టెంబర్ 2వ లో మధ్యాహ్నం 2.00 గంటల లోపు ఈ క్రీడల ఇచ్చిన లింకు ద్వారా తమ రిజిస్ట్రేషన్ ను చేసుకోగలరు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని మాత్రమే జిల్లా రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు క్రీడాకారులను పంపబడుతుంది. జిల్లాలో ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా యువజన, క్రీడల అధికారిని చిర్ర రఘు ఆ ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్ నో. 9618011096 లను సంప్రదించగలరు.

## ఎస్పీ పర్యటనను విజయవంతం చేసిన సీఐ వినయ్ కుమార్

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో సీఐ వినయ్ కుమార్ తనదైన ప్రత్యేక శైలితో పోలీసు శాఖకు ప్రజలకు మధ్య మరింత సన్నిహిత సంబంధాలను పెంపొందిస్తున్నారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేర నియంత్రణతో పాటు ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వాటిని విజయవంతం చేస్తున్నారు.సామాజిక బాధ్యతలో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించడం ప్రజల్లో చైతన్యం తీసుకురావడం వంటి కార్యక్రమాలకు సీఐ వినయ్ కుమార్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు యువత నుంచి మంచి స్పందన లభిస్తోంది.ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరులో భారీ పెద్దవైన త్రావర్ణ పతాకంతో నిర్వహించిన తిరంగా పాటు జాతీయ సమైక్యత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పెషించారు.ఇదిలా ఉండగా శనివారం మహబూబాబాద జిల్లా ఎస్పీ శబరీష్ గూడూరు పర్యటనలో భాగంగా నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ సొసైటి టూ కేరన్ కార్యక్రమాన్ని సైతం సీఐ వినయ్ కుమార్ సమన్వయంతో పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేశారు. యువత పోలీసు సిబ్బంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించారు. వరుసగా అవగాహన కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలు జాతీయ స్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలను విజయవంతం చేస్తూ గూడూరులో సీఐ వినయ్ కుమార్ తనదైన ప్రత్యేక మార్కునుమార్కును చాటుకుంటున్నారని పలువురు ప్రశంసిస్తున్నారు.

## మచ్చర్ల ఆవాస ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/గూడూరు;** మడంలంలోని మచ్చర్ల గ్రామంలోని ఆవాస ప్రాంతాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కమిటి ఆధ్వర్యంలో మచ్చర్ల గ్రామంలోని ఆవాస ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు.ఈసందర్భంగా ఆవాస ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా రోడ్ల సమస్య చెరువులు కుంటలు మరమ్మతులు సాగునీరు తాగునీరు పల్లె దవాఖానలో మరుగుదొడ్ల సౌకర్యం పాఠశాలలో కనీస మౌలిక వసతులు కొంత తదితర సమస్యలు వివరించారు. సర్వేలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు,మచ్చర్ల గ్రామ పరిధిలో చెరువులు కుంటలకు మరమ్మతులు చేపట్టి కాలువల ద్వారా వరి పొలాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మచ్చర్ల గ్రామానికి ఆరు ఆవాస ప్రాంతాలు ఉన్న నేపథ్యంలో పల్లె దవాఖానకు ప్రత్యేక వైద్యుడిని అవసరమైన సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.పేదల సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల పేదలు మరింత పేదలుగా మారుతున్నారని విమర్శించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాట్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆవాస ప్రాంతాల్లో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే సంబంధిత ప్రజలను సకరించి దశలవారీగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మండల నాయకులు నక్క సైదులు అద్దూరి చారి ఈరెల్లి మల్లేశం తిరుపతమ్మ మల్లేష్ వీరన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం, కమలాపూర్:** పద్మ విభూషణ్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కమలాపూర్ అంజనిపుత్ర ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమలాపూర్ బస్టాండ్ ప్రాంగణంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గట్టు నారాయణ గౌడ్ మాట్లాడుతూ... మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడంతో పాటు, ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల శ్రీనివాస్, కటుకూరి దేవేందర్ రెడ్డి, వెనిశెట్టి శివ కుమార్, నూక రమేష్, కాటం తిరుపతి, బాగాది రాజేందర్, వెంగల రాము, మొగిలిచర్ల రాంబాబు, కాల్వ కుమార్ తదితర మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ మండల సెక్రెటరీగా స్వప్న ఎన్నిక

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్)వ్యాయామ ఉపాధ్యాయుల మండలకమిటీని శనివారం వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల మండల కార్యదర్శిగా ఎర్రబెల్లి హైస్కూల్ లో విధులు నిర్వహిస్తున్న స్వప్న ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్భంగా స్వప్న మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో విద్యార్థినీ,విద్యార్థులను క్రీడా రంగాలలో నిష్ణాతులను చేయడం కోసం కృషిచేస్తానని తెలిపారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి, వ్యాయామఉపాధ్యాయులు ఎ రాజేశ్వరి, సునీల్, రాజ్‌కుమార్, సంజీవ్, విజయ్‌తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ సిఎస్ఇ అసిస్టెంట్ ప్రొఫెసర్ రావుల రాజేష్ కు డాక్టరేట్

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** వరంగల్ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్–డబ్ల్యూ) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న రావుల రాజేష్‌కు, ఎడ్జ్ కంప్యూటింగ్, వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌లు, అడాప్టివ్ రూటింగ్, లైట్‌వెయిట్ సెక్యూరిటీ అంశాలపై చేసిన పరిశోధనకు గాను అస్సాం రాష్ట్రం లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సిల్చార్ ద్వారా డాక్టరేట్ (పీహెచ్ డి) డిగ్రీ ప్రదానం చేసినట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రెస్ నోట్ లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, రావుల రాజేష్ తన పీహెచ్ డి థీసిస్ ను “ఇంటలిజెంట్ ఎనర్జీఎఫీషియెంట్ హ్యాండ్ సెక్యూరిటీ రూటింగ్ ప్రోటోకాల్స్ ఫర్ నెక్స్ట్ జనరేషన్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్స్” అనే శీర్షికతో సమర్పించినట్లు తెలిపారు. డాక్టర్ రిపోన్ పాట్‌గిరి (సూపర్‌వైజర్),అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దోలెంద్రో సింగ్ (కోసూపర్‌వైజర్)ల సంయుక్త పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఇంటెలిజెంట్ రూటింగ్, భద్రత, వనరుల ఆప్టిమైజేషన్ రంగాలకు ఆయన చేసిన గణనీయమైన కృషిని ప్రముఖంగా ప్రస్తావించారు. వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌లు, ఎడ్జ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత రూటింగ్, నెట్‌వర్క్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలకు గణనీయంగా దోహదపడుతుందని, ఆయన ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్, కాన్ఫరెన్స్‌లలో పరిశోధనా పత్రాలను కూడా ప్రచురించారు అ నితెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీ కాంత రావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి,హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్, ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు, అలాగే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, ఎడ్జ్ కంప్యూటింగ్, అన్వయించదగిన పరిశోధన నిర్వహించినందుకు రావుల రాజేష్ ను, అదేవిధంగా సిఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. నిరంజన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, కళాశాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్‌ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, నిట్ సిల్చార్ విద్యాలయం ద్వారా పీహెచ్డీ డిగ్రీ పొందిన సందర్భంగా రావుల రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంచుకున్నారు.